తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

శుక్రవారం
20 ఫిబ్రవరి 2026

పేజీలు - 8



Follow :

## ముమ్మరంగా కొనసాగుతున్న
# ఫార్మర్ రిజిస్ట్రేషన్

- సిసిఎల్ లిస్ట్ లో ఉన్న వారందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి...
- రైతు భరోసా కు అందరూ అర్హులే.....
- కొత్త పాస్ బుక్ వచ్చిన వారికి తర్వాత లిస్ట్ లో ఫార్మర్ రిజిస్ట్రేషన్....
- రైతులకు అపోహలు వద్దు...అందరికి రైతు భరోసా వస్తుంది....
- జిల్లా వ్యవసాయ అధికారి సురేష్

**ములుగు బ్యూరో, ఫిబ్రవరి19 (జనం సాక్షి):** ములుగు లోని 10మండలాల్లో ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరు నాగారం, మంగపేట,కన్నాయి గూడెం, వెంకటాపురం, వాజేడు లల్లో మమ్మరం గా ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొనసాగుతున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు. గ్రామాలో ఉన్న రైతు వేదికల వద్ద ఎఈఓ అధికారుల లేదా మీ సేవల ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్లు రైతులందరూ చేసుకోని వారందరూ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా గత ఆరు నెలల క్రితం కొత్తగా మిగతా 7లో..

# హనుమకొండలో విద్యావ్యాపారం

- కార్పొరేట్ స్కూళ్ల పేరుతో తల్లిదండ్రులపై అధిక ఫీజుల వసూల్
- కార్పొరేట్ స్కూల్ లలో అధిక ఫీజుల నియంత్రణ ప్రభుత్వం అరికట్టాలి
- లక్షల్లో దోపిడీ అద్వానమైన విద్యాబోధన
- ఫీజులపై నిలదీస్తే విద్యార్థుల తల్లిదండ్రులపై యజమాన్యం దురుసు ప్రవర్తన
- ఎన్ని ఫిర్యాదులు అందిన పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు



**హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** హనుమకొండ నగరంలో రోజురోజుకు విద్యను వ్యాపారంగా మార్చు కుంటూ అధిక డబ్బులు సంపాదించాలని ఆశతో ప్రతి ఏటా కార్పొరేట్ స్కూల్స్ కుప్పలు కుప్పలుగా వెలుస్తున్నాయి. కార్పొరేట్ స్కూల్ లలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అంది స్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి స్కూల్లో విద్యార్థులను జాయిన్ చేసుకొని తదుపరి సంవత్సరం నుండి కార్పొరేట్ స్కూల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించకుండా కనీసం విద్యా అర్హత కలిగిన టీచర్లను విద్య అభ్యసించడానికి పెట్టకుండా కనీసం అర్హత లేని వారితో స్కూల్స్ నడపడం హనుమకొండ నగరంలో కొనసాగు తున్నది.

వార్త మెయిన్ 7లో

## జిల్లాలో వార్షిక పరీక్షలను
# పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): :** జిల్లాలో జరుగనున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50 గం॥ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి 11 గం॥ ల వరకు, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లుగా అవాస్తవాలను ప్రచారం చేసినట్లయితే సంబంధిత వారిపై

# ప్రమాదకరంగా పెన్‌గంగ పడవ ప్రయాణం

- కొటాల నుంచి మహారాష్ట్రకు రాకపోకలు • ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?



వార్త మెయిన్ 3లో

## దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో
# ఘోర రోడ్డు ప్రమాదం

- లారీ ఢీకొని ఒకరి మృతి..



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో దామెర మండలం ఓగులాపూర్ గ్రామం వద్ద దమ్మన్నపేట వైపు నుంచి టూ వీలర్ పై రహదారి దాటుతున్న సమయంలో ఓబులాపూర్ కు చెందిన సిలివేరు మల్లయ్య వయస్సు 50 హనుమకొండ వైపు నుంచి గూడెపాడు కు వెళుతున్న లారీ వేగంగా వచ్చి ఒకసారి గా ఢీకొట్టడం జరిగింది మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు మృతుని భార్య సిలువేరు రాదా ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ మామిడిశెట్టి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పరకాల సీఐ రూరల్ రంజిత్ రావు తెలియజేశారు

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థి కోకో సమాఖ్య జాతీయ జట్టుకు ఎంపిక



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :**హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో బి.ఏ (హెచ్ఈపీ) మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న జీ. దినేష్ జాతీయ స్థాయి కోకో జట్టుకు ఎంపిక కావడం గర్వకారణం. భారత కోకో సమాఖ్య తెలంగాణ రాష్ట్రం తరఫున ఆయనను జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు ప్రకటించింది. 17 ఫిబ్రవరి 2026 నుండి 9 మార్చి 2026 వరకు గుజరాత్ రాష్ట్ర రాజధాని గాంధీనగర్‌లో భారత క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ శిక్షణ శిబిరంలో దినేష్ పాల్గొననున్నాడు. దేశవ్యాప్తంగా ఎంపికైన ప్రతిభావంతులైన క్రీడాకారులతో కలిసి ఉన్నత స్థాయి సాధన చేయనున్నాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యురాలు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి దినేష్‌ను అభినందిస్తూ, ఆర్ట్స్ కళాశాల విద్యార్థి జాతీయ జట్టుకు ఎంపిక కావడం మా సంస్థకు గౌరవప్రదమైన విషయం. దినేష్ క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఈ విజయానికి మూలం. భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆశిస్తున్నాము" అని తెలిపారు. కళాశాల అధ్యాపకులు, డాక్టర్ ఏటి బిటి ప్రసాద్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ ప్రసాద్ క్రీడా విభాగం సిబ్బంది, సహ విద్యార్థులు దినేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ శిక్షణ శిబిరంలో విశిష్ట ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## డిఎస్పీ కార్యాలయం ముట్టడికి ఆదివాసీ, దళిత సంఘాల పిలుపు




**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి19, (జనంసాక్షి)** నిర్మల్ జిల్లా బోరిగాం సర్పంచ్ కోరేపల్లి మల్లికార్జున్ (అర్జున్) రెడ్డిని ఈ నెల 21లోపు అరెస్ట్ చేయకపోతే, అంబేద్కర్ సంఘం, ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని యూనియన్ నేతలు వెంకగారి భూమయ్య, రంజిత్ లు పిలుపునిచ్చారు, ఆదివాసీ మహిళపై దాడి కేసులో లక్ష్మణ్‌చాంద పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ నెం. 1 82/2025 కింద బీఎన్ఎస్, ఎస్సీ, ఎస్టీ చట్టాల ప్రకారం కేసు నమోదైనా, ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనంగా డీఎస్పీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి ఎఫ్ ఐ ఆర్ నెం. 29/2026 నమోదైందని తెలిపారు. రాజకీయ ఒత్తిడుల కారణంగా పోలీసులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తక్షణం జోక్యం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా సరిహద్దులను దిగ్బంధించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈసమావేశంలో నాయకులు సాకే లక్ష్మణ్, మంద మల్లేష్, సుంచు శ్రీనివాస్, భీమన్న, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక సౌహార్దం, పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం ముఖ్యం :జనగామ పోలీస్

**జనగామ ప్రతినిధి,ఫిబ్రవరి 19(జనంసాక్షి):** జనగాం డీసీపీ రాజమహేందర్ నాయక్ అధేశాల మెరకు ఏసీపీ పండేరే చేతన్ నితిన్ ఐపిఎస్, సి ఐ సత్యనారాయణ రెడ్డిమరియు ఎస్సై చెన్నకేశవులు జనగాం పట్టణంలోని విశ్వ హిందూ పరిషత్ సభ్యులు, ముస్లిం మసీదు అధ్యక్షులు, బజరంగ్ దళ్ సభ్యులు మరియు ఇతర సమాజ పెద్దలతో కలిసి శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జనగాం పట్టణంలో సామాజిక సౌహార్దం, పరస్పర గౌరవం మరియు శాంతియుత సహజీవనం ఎంతో ముఖ్యమని అధికారులు వివరించారు. రాబోయే కార్యక్రమాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, సోషల్ మీడియాలో వదంతులు లేదా ప్రేరేపించే సందేశాలు వ్యాప్తి చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అన్ని కార్యక్రమాలు శాంతియుతంగా, చట్టపరంగా నిర్వహించేలా సమాజ నాయకులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు సంభాషణ సమన్వయం ద్వారా పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.




# మండలంలో వరి పంటల్లో అగ్గి తెగులు : పరిశీలన



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి19(జనం సాక్షి)**హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో గురువారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పద్మ రబీ కాలంలో సాగుచేసిన వరి పంటలను సమగ్రంగా పరిశీలించారు. పరిశీలనలో భాగంగా వరి పంటల్లో అగ్గి తెగులు (బ్లాస్ట్) తీవ్రంగా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. సమీపంలోని ఇతర వరి పొలాలకు కూడా ఈ తెగులు వ్యాపించే అవకాశం ఉందని రైతులను హెచ్చరించారు. ఇటీవల రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం, పగటి వేళల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడం వల్ల అగ్గి తెగులు వేగంగా వ్యాపిస్తోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా ఉండి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నివారణ సూచనలు:అగ్గి తెగులు నియంత్రణకు ట్రైసైక్లోజోల్ 0.6 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేదా గలీలియో సెన్సా వంటి శిలీంద్రనాశినులను 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. నత్రజని ఎరువులను అధిక మోతాదులో వినియోగించరాదు. తెగులు తట్టుకునే వరి రకాలను సాగు చేయాలి. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేపట్టాలి. ఈ కార్యక్రమంలో డా. వెంకట్ రెడ్డి, డా. రాములు, డా. గోన్య నాయక్, డా. మధు, డా. భార్గవి, డా. పద్మజ, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఏఈఓ నాగరాజు తదితరులు పాల్గొని రైతులకు అవసరమైన సూచనలు అందించారు. అగ్గి తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు విజ్ఞప్తి చేశారు.

# సాఫ్ట్ బాల్ క్రీడాకారుడిని అభినందించిన కూడా చైర్మన్

### ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారుడికి ఆర్థిక సహాయం



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)** :పరకాల నియోజకవర్గం నడికుడ మండలం కంటత్మకూర్ గ్రామానికి చెందిన సాఫ్ట్ బాల్ క్రీడాకారుడు బుస్స రాజు సాధించిన విజయం పట్ల హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ నగరంలోని వారి స్వగృహం నందు అభినందించి, ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా 7500/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఫిబ్రవరి 25, గోవాలో జరగనున్న 22వ సీనియర్ సౌత్ జోన్ నేషనల్ మెన్ టీమ్ సాఫ్ట్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు తరపున కంట త్మకూర్ గ్రామానికి చెందిన బుస్స రాజు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా రాజు, ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడాకారుడిని కూడా చైర్మన్ శాలువాతో సత్కరించి అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన క్రీడాకారుడైన రాజును ప్రోత్సహించేందుకు, తన స్వంత ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వెంకట్రామ్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్రీడల్లో రాణించే ప్రతిభావంతులైన గ్రామీణ యువతకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. బుస్స రాజు గతంలోనూ తన ప్రతిభను చాటుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ హర్యానా, మహారాష్ట్ర, కేరళ, పంజాబ్ వంటి రాష్ట్రాలతో పాటు అండమాన్ నికోబార్ దీవుల్లో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని తన క్రీడా పటిమను ప్రదర్శించారు. ఈ ప్రాంతాల్లో జరిగిన వివిధ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి పలు ప్రైజులు మరియు ప్రశంసా పత్రాలను కైవసం చేసుకున్నారు. వరుసగా పోటీల్లో పాల్గొంటున్న రాజు, ఇప్పుడు గోవాలో జరగబోయే సౌత్ జోన్ నేషనల్ పోటీల్లో తెలంగాణకు పతకం తీసుకురావాలనే పట్టుదలతో ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటత్మకూర్ గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి గ్రామ కమిటీ అధ్యక్షులు బద్రి గ్రామ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చదరంగం క్రీడాకారిణి కుమారి బోగోజు దేవికకు సన్మానం



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి)**ఫిబ్రవరి 23 నుండి 28 వరకు విశాఖపట్నంలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూని వర్సిటీ చదరంగం పోటీలకు 42వ డివిజన్ రంగసాపేటకు ప్రాంతానికి చెందిన క్రీడాకారిణి బోగోజు శ్రావణ్ రాజశ్రీ దంపుతుల కుమార్తె కుమారి బోగోజు దేవిక ఎన్నికైన సందర్భంగా రంగసాయిపేట ప్రముఖ సామాజికవేత్త బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో కొల్లూరి రుషి నంద ట్రస్టు ద్వారా చదరంగంలో సత్తా చాటిన కుమారి దేవికను ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లూరి యోగానంద్ మాట్లాడుతూ కుమారి దేవిక ఇంకా మరి ఎన్నో శిఖరాలను అధిరోహించి రంగసాయిపేట తోపాటు వరంగల్, తెలంగాణ రాష్ట్రనీ భారతదేశ ఖ్యాతిని తన ప్రతిభతో సత్తా చాటాలని కుమారి దేవిక తో పాటు దేవికకు శిక్షణ అందిస్తున్న గురువైన ఫిజికల్ డైరెక్టర్ గోగు నారాయణకు అభినందనలు తెలియజేశారు. బోగోజు దేవిక నివాసం ఉంటున్న సహచర కాంప్లెక్స్ మహిళలు దేవికను సన్మానించారు. ఈ సందర్భంగా యోగానందు దేవికకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో దేవిక తల్లిదండ్రులు బోగోజు శ్రావణ్ రాజశ్రీ తో పాటు కాంప్లెక్స్ నివాసముంటున్న సహచర మహిళలు ముసినపెల్లి జమున, సిటీ సరితా, దండు చైతన్య, మంద శైలజ ఉడ్డనూరి రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచనీ మరిచారు..

## రోడ్డు పై బైఠాయింపు

**సారంగాపూర్, ఫిబ్రవరి 19(జనం సాక్షి)** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకంపై సర్పంచ్, హిందూ వాహిని సభ్యుల పేర్లు ఉండి, తన పేరు లేకపోవడంపై ఉపసర్పంచ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ పాటించలేదని ఆరోపిస్తూ ఉపసర్పంచ్ కృష్ణ రెడ్డి తన అనుచరులతో కలిసి రోడ్డుపై నిరసనకు దిగారు. ఈ ఘటనతో కార్యక్రమ ప్రాంగణంలో కాసేపు ఉద్రిక్తత నెలకొంది.



# గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలి

### తొర్రూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భూస అశోక్

### జీఎంపీఎస్ 2026 డైరీ ఆవిష్కరణ



**తొర్రూరు, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** గొల్ల కురుమలు రాజకీయ ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని తొర్రూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బూస అశోక్ ఆకాంక్షించారు. గురువారం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) 2026 డైరీ ని సంఘం జిల్లా నాయకులతో కలిసి గురువారం రోజు ఎక్సైజ్ కార్యాలయంలో తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జీఎంపీఎస్ డైరీ గొల్ల కురుమల ఐక్యతతో పాటు వారి అభివృద్ధికి, గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో దేశంలో యువత మొత్తం కూడా, మత్తుకు బానిసలు అవుతున్నారని, ప్రభుత్వం కొంత శ్రద్ధ వహించి యువకులు అందర్నీ అన్ని రంగాల్లో పోటీపడేలా శ్రద్ధ తీసుకోవాలని వారు సందర్భంగా కోరారు. యువత విద్యా ఉద్యోగ రంగాల్లో ముందుండాలని అన్నారు. రాష్ట్రంలో గొర్రెల మేకల పెంపకశీ వృత్తిని పెంచేలా కృషి చేయాలని, నిరుద్యోగ యువకులకు ఫామ్ సిస్టంలో గొర్రెల పెంపకాన్ని ప్రభుత్వ ప్రోత్సాహంతో ముందుకు తీసుకు వచ్చేలా, ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇచ్చేలా కృషి చేయాలని వారు అన్నారు. గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంగం అని వారు అన్నారు. గొల్ల కురుమ నిరుద్యోగ యువతి, యువకుల అభివృద్ధికి ఉపయోగపడేలా పోరాటాలను రూపకల్పన చేయాలని వారు సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్, నాయకులు బొమ్మన బోయిన వెంకన్న, బసనబోయిన రాజేష్, జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, తండా హరీష్, నాగరబోయిన అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



**ఆత్మకూరు, (జనంసాక్షి) :** మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆరెకులస్తులు ఘనంగా నిర్వహించారు. శివాజీవిగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఛత్రపతి శివాజీభారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడుగా పేరుగాంచారన్నారు. స్త్రీలను గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన ధీరుడని కొనియాడారు. యువత శివాజీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మమ్మద్ షబానా గఫూర్, వార్డు సభ్యులు వాడుకరి రాజు ,సతీష్ ఆరె కుల సంఘ నాయకులు తిప్పారపు కిషన్ రావు,సురవు యువరాజు ,కుడుతల రమేష్, ఇరువల యుగేందర్,లింగదారి రమేష్, సావూరి సుధాకర్, బాసిడి ఆగయ్య, బాసిడి వంశీ ,శశి, రఘు,లింగరావు, రాజు ,నాగార్జున, శంకర్ రావు,రాజేశ్వరరావు ,నాగరాజు, పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**కడెం ఫిబ్రవరి 19(జనంసాక్షి):** కడెం మండల కేంద్రంలో గురువారం మరాఠా వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బిజెపి కడెం మండల అధ్యక్షుడు కాశ వేణి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాషాయ జెండా ఆవిష్కరించి నివాళులర్పించరు. ఆయనచేసినసేవలనుకొనియాడారు. చత్రపతి శివాజీ చూపిన మార్గంలో నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మోహన్ నాయక్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పూస శ్రీరామ్ రాపర్తి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ధర్మపురి తిరుమలయ్య బిజెపి సీనియర్ నాయకులు జక్కుల సత్తన్న వై భూమన్న గట్ల నల్లగొండ ములికి కృష్ణ ఎస్ ప్రవీణ్ ఏ శ్రీనివాస్ రాపల్లి కొండయ్య యూత్ నాయకులు రంజిత్ తరుణ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లుర్‌లో ఛత్రపతి శివాజీ గ్రంథాలయం ప్రారంభం



**పెంచికల్ పేట్, (జనంసాక్షి):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని, మండలంలోని ఎల్లుర్ అరేకుల సంఘం, ఆధ్వర్యం లో, ఛత్రపతి శివాజీ 'గ్రంథాలయన్ని సర్పంచ్, చెప్పిడే. రవి, స్థానిక ఎస్. ఐ, అనిల్ కుమార్, చేతుల మీద ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, చెప్పిడే. రవి మాట్లాడుతూ, యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండేందుకు సమయాన్ని వృధా చేయకుండా, ఉండేందుకు, పోటీ పరీక్షల్లో సిద్ధమయ్యే యువతకు అన్ని రకాల మెటీరియల్ ఉండే విందాగా ఏర్పాటు చేస్తామని, అయన అన్నారు. గ్రంథాలయన్ని ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఆయనను అభిందించారు. ఈ కార్యక్రమం లో అరేకుల. సంఘం తాలూకా అధ్యక్షులు, చెప్పిడే. సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు, కుకూడే. రాజేష్, సంఘం నాయకులు, డోకే. నాయరాయణ, పొట్టే. రాజన్న, చౌదరి. డోకే. మహేష్, పొట్టే. శ్రీనివాస్, యువకులు, గ్రామస్తులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారం వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ వన దేవతలను గురువారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గద్దెల వద్ద మొక్కలను చెల్లించుకున్నారు. వనదేవతల ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని రేవూరి ప్రకాష్ రెడ్డి ఆకాంక్షించారు.

## పెద్దతూండ్లలో పంపుసెట్ల పంపిణి

### సర్పంచ్ బండారి నర్సింగం



**మల్హార్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మండల కేంద్ర పరిధి లోని పెద్ద తూండ్ల గ్రామంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో పి ఎం కే ఎస్ వై 2.0 పథకం లో భాగంగా లబ్ధిదారులకు పంపు సెట్లను గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ల రవీందర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్, వార్డు మెంబర్లు తాటికొండ కేశవచారి, బియ్యని శ్రీనివాస్, కుమార్, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### శివాజీ ఉత్సవ సమితి కమిటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూరు, (జనంసాక్షి):** హైందవ సామ్రాజ్య స్థాపకుడు, మహావీరుడు మహారాజ్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఆత్మకూరులో చత్రపతి శివాజీ ఉత్సవ సమితి కమిటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనలో ఆయన చూపిన సంకల్పం, న్యాయపరిపాలన, ప్రజల పట్ల చూపిన మమకారం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. సామాజిక సమగ్రత,సాహసస్ఫూర్తి,ధర్మరక్షణ విలువలను ప్రతి ఆచరించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**మల్హార్, (జనంసాక్షి) :** దేశభక్తి ధైర్య సాహసాలకు మారుపేరు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని వారి జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని యూత్ నాయకులు బండి రణదీర్ రావు,సుంకరి సాయి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాడిచెర్ల హనుమాన్ సెంటర్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం మొగల్ రాజులను ఎదురించి పోరాడిన యోదుడని హిందూ ధర్మ పరిరక్షణ కోసం వారు చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. శత్రు రాజ్య స్త్రీలను సైతం తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. శివాజీ మహరాజ్ కు ఉన్న దేశభక్తి, ధైర్య సహసాలు పరిపాలనలో చూపిన ప్రతిభ నేటి యువతకు ఆదర్శమని పేర్కొని శివాజీ మహరాజ్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ మల్క మోహనరావు, తెలంగాణ ఉద్యమ కారులు పోలోజు సత్యనారాయణ,యూత్ నాయకులు ముడితనపెల్లి మల్లీకార్జున్,పెద్ది మధూకర్, తిక్క వినయ్,రావుల రాహుల్,శేనం నిఖిల్,రావుల శశి,పైడాకుల సందీప్, జె రాజేందర్, సాయి చరణ్, ప్రదీప్, అబినవ్, అఖీల్, లడ్డూ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపేడు గ్రామానికి బస్సు సౌకర్యం

### ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**టేకుమట్ల ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామం నుండి జమ్మికుంట వరకు వయా వావిలాల మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా ప్రారంభించారు బస్సు సర్వీస్ ప్రారంభంతో ఎంపేడు, వావిలాల మరియు పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుంది అని విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు , సాధారణ ప్రజలు బస్సు సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా సౌకర్యాల మెరుగుదల ముఖ్యమని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ గ్రామ సర్పంచ్ ఈసంపల్లి హారిక ఆర్టీసీ హుజురాబాద్ డిఎం అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఆరె సంక్షేమ సంఘం నాయకులు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలను కోనాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గురువారం చత్రపతి శివాజీ చిత్రపటానికి ఆరె సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గుజ్జుల పెద్ద బాబురావు, మండల అధ్యక్షులు కౌడగాని రాజీరు, గ్రామ అధ్యక్షులు అంబీరు వీరయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చత్రపతి శివాజీ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం నాయకులు దౌతపురపు శంకర్ రావు, లక్ష్మణరావు, డోలె చిన్న రాజేశ్వరరావు, మధు, లడె రాజీరు, రాజేశ్వరరావు, బుచ్చిబాబు, కౌడగాని రాజేశ్వరరావు, మోహన్ రావు, అంబీరు రాజయ్య, రాజేశ్వరరావు, గుజ్జుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

### జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** రానున్న వేసవిలో గ్రామస్తులకు తాగినీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ తెలిపారు. గురువారం జల్లి గ్రామంలో మరమ్మత్తులకు గురైన చేతిపంపు, పైప్ లైన్ లీకేజీ పనులకు మరమ్మత్తులు చేయించారు. గ్రామస్తులు తాగునీటి కోసం వేసవిలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చేతిపంపు, పైప్ లైన్ లీకేజీ లకు మరమ్మత్తు పనులను చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మెరుగు బాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువత ఛత్రపతి శివాజీని స్పూర్తిగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సారంగాపూర్ మండలం మలక్ చించొలి లో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సనాతన ధర్మం (హైందవ ధర్మ రక్షణకు) శివాజీ మహారాజ్ చేసిన సేవ చిరస్మరణీయం అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ను స్పూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షు లు నరేష్, నాయకులు అంబటి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కొరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి, తో పాటు మండల బీజేపీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



**బచ్చన్నపేట (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపూర్ గ్రామంలో జై భవాని ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నూతనంగ ఏర్పాటుచేసిన విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమోగ్ దేశపతి అలాగే గ్రామ సర్ప ంచ్ ఎర్రోళ్ల విజయ సోములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మహా అన్నదాన ప్రసాదం గడిల భాస్కర్ రెడ్డి అన్నదాతగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ఉపస ర్పంచ్ తాడెం నరేందర్. వార్డు సభ్యులు జై భవాని ట్రస్ట్ అధ్యక్షులు జిల్లా రమేష్. ఉపాధ్యక్షులు బండారి సంతోష్. ప్రధాన కార్యదర్శి శేరి యాదగిరి. కార్యదర్శి చిర్ర శేఖర్ రెడ్డి. కోశాధికారి వేముల చందు. గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు . గ్రామ ప్రజలందరికీ జై భవాని ట్రస్టు వారు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**ములుగు/వెంకటాపూర్, (జనంసాక్షి):**-వెంకటాపూర్ మండల కేంద్రంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని మెయిన్ రోడ్డు సర్కిల్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసిన అనంతరం మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు అజయ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారత జాతి గర్వకారణమని,ఆయన చూపిన ధైర్యం, పరాక్రమం,దేశభక్తి ప్రతి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని,యువత శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.అనంతరం మండల కేంద్రంలో కాషాయం జెండా పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామడిశెట్టి సుగుణ,శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు,యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఈనెల 22న గురుకుల ప్రవేశ పరీక్ష

### సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** ఈనెల 22న ఆదివారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న దుగ్గొండి సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి గురువారం తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి 5 వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. గురుకుల ప్రవేశం కోసం పరీక్ష రాసే విద్యార్థులు ఆన్ లైన్ లో హాల్ టికెట్ వెంటనే డౌన్ లోడ్ చేసుకొని ప్రధానోపాధ్యాయుల చేత ఫోటో అటే స్టేషన్ చేయించుకోవాలని 2025-26 విద్యా సంవ త్సరానికి సంబంధించిన బోనఫైడ్ సర్టిఫికెట్, బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్, వాటర్ బాటిల్, ఎగ్జామ్ ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె కోరారు.

## ఘనంగా చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు



**కడెం ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** కడెం మండల కేంద్రంతోపాటు మండ ల ంలోని లింగాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలను బజరంగ్దళ్, హిందూ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామంలో కాషాయ జెండాను(ధ్వజ) ఆవిష్కరించారు. తదుపరి శివాజీ మహారాజ్ నినాదాలతో యువకులందు ఏక దాటిగా గ్రామంలో మొదలుకొని చుట్టుపక్కల గ్రామాలలో కూడా బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... శివాజీ హిందువుల కోసం, హిందూ ధర్మం కోసం చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు కూడా చత్రపతి శివాజీ మార్గంలో దేశం కోసం ధర్మం కోసం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ కార్యకర్తలు, లింగాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి రంజిత్, కమ్మల స్వామి, సిద్దంకి సిద్ధార్థ, గ్రామ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు



**పెంచికల్ పేట్ ఫిబ్రవరి 19,(జనంసాక్షి):** మరాఠసామ్రాజ్య యోధుడు, ఛత్రపతి శివాజీ 396వ, జయంతిని మండలంలోని ఎల్లూర్ అరేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. ముందుగా, ఛత్రపతి శివాజీకి, విగ్రహానికి, పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరేకుల సంఘం తాలూకా అధ్యక్షులు, చెప్పిడే. సత్యనారా యణ మాట్లాడుతూ, స్వరాజ్య స్థాపనే లక్షంగా చేసుకొని, సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన గొప్ప వీరుడని, అన్నారు. శివాజీ మహారాజ్, కోట్లాది మందికి ఆదర్శ ప్రాయుడని, ప్రజల హక్కుల కోసం, పోరాడి హైందవ స్వరాజ్యాన్ని స్థాపించిన మహానుభావుడని, ఛత్రపతి పాలనలో, న్యాయ, ధర్మం, సామానత్వం, ప్రధాన లక్షంగా ఉండేవాని, యువత అయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, చెప్పిడే. రవి, సంఘ నాయకులు, డోకే. సత్యనారాయణ, కుకూడే. రాజేష్, కుకూడే. సర్యనారాయణ, డోకే. మహేష్, పొట్టే. రాజన్న, చౌదరి. బాపు, పొట్టే. నారాయణ, ఆశ్రమ పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, గోపాల్ రెడ్డి, కుకూడే. వెంకన్న, యువకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బీరప్ప నగర్ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



**తొర్రూరు, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** చత్రపతి శివాజీ యూత్ బీరప్ప నగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు పడాల ప్రవీణ్ మాట్లాడుతూ.. ఈ రోజు మనమందరం అత్యంత గర్వంతో, గౌరవంతో స్మరించుకుంటున్న మహానుభావుడు చత్రపతి శివాజీ మహారాజ్.1630 ఫిబ్రవరి 19న జన్మించిన శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో ధైర్యానికి, పరిపాలనా నైపుణ్యానికి, దేశభక్తికి ప్రతీకగా నిలిచారు. శివాజీ మహారాజ్ కేవలం యోధుడు మాత్రమే కాదు ఆయన ఒక దూరదృష్టి గల పాలకుడు, ప్రజల సంక్షేమాన్ని ముందుగా చూసిన న్యాయబద్ధ నాయకుడు,మత సహనానికి నిలువెత్తు ఉదాహరణ అన్నారు. ఈ సంస్థ గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఆయన స్థాపించిన హిందవీ స్వరాజ్యం అంటే ప్రజల పాలన,న్యాయమైన వ్యవస్థ, స్త్రీల గౌరవానికి రక్షణ, రైతులు, పేదల సంక్షేమం యుద్ధంలో శత్రువులను ఓడించినప్పటికీ, శత్రు స్త్రీలను గౌరవించిన మహానాయకుడు శివాజీ మహారాజ్ అన్నారు.ఇది ఆయన ఉన్నతమైన విలువలకు నిదర్శనం.తక్కువ వనరులతో, అపారమైన ధైర్యంతో,బలమైన శత్రువులను ఎదురించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించడం సాధారణ విషయం కాదు. అది శివాజీ మహారాజ్‌కే సాధ్యమైంది.నేటి యువతకు శివాజీ మహారాజ్ జీవితం ఒక గొప్ప పాఠం. ధైర్యంగా నిలబడాలి అన్యాయాన్ని ఎదుర్కోవాలి. దేశం కోసం, సమాజం కోసం పనిచేయాలి మనమందరం ఆయన ఆశయాలను మన జీవితాల్లో అమలు చేస్తేనే ఈ జయంతి నిజమైన అర్థం అన్నారు. అనంతరం యూత్ సభ్యులు నూతనంగా ఎన్నిక కాబడిన 9 మంది ధరావత్ పద్మ, కర్నే నాగరాజు,భూసాని జయమ్మ తూర్పాటి రవి, పేర్ల జంపన్న, మాదుగుల భవాని అల్లం శ్యామల,కిన్నెర కవిత, చకిలెల మనిరాజ్ బిఆర్ఎస్ తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు మడిపెద్ది సాయి నిఖిల్, పోరండ్ల సురేష్,గదేగాని పవన్, పులేందర్, చింతలం ఉపేందర్, మధు, యకయ్య ,ఠాగూర్,శశి,హరన్,నర్సింహ,మనోహర్,రాజేష్,చరణ్,కుమార్,శ్రీనివాస్, సురేష్, పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**నేరడిగొండ ఫిబ్రవరి19 (జనంసాక్షి):** ప్రతిఒక్కరు భక్తి శ్రద్ధలతో కలిగి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. గురువారం రోజున మండలంలోని లింగాట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గోండుగూడ గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆడే గజేందర్ స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలందరు ఆయురారోగ్యాలు,సుభిక్షం కలగాలని కోరుకున్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి మాట్లాడిన ఆయన, గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో లింగట్ల సర్పంచ్ మల్లేష్ పటేల్ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్ మాజీ ఎంపీపీ ప్రేమ్ సింగ్ నాయకులు కమల్ సింగ్ మాజీ సర్పంచ్ ఆత్రం నాగేష్ సాబ్లే కైలాష్ ఆత్మ డైరెక్టర్ అందు సింగ్ ఇందల్ సర్దార్ దేవిసింగ్ మాజీ ఛైర్మన్ మందుల రమేష్ మురళి గౌడ్ కపిల్ దేవ్ యండి సద్దాం ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ముధోల్ ,ఫిబ్రవరి19 (జనంసాక్షి):** మొదలు మండల కేంద్రంలోని పాఠశాలలో శివ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శివాజీ మహారాజ్ వేషధారణలో వచ్చి శివాజీ జీవిత చరిత్రను వివరించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్, గెరిల్ల యుద్ధ తంత్రంతో విదేశీయులకు ముచ్చెమటలు పట్టించిన మరాఠా యోధుడు, వీరుడు, ధీరుడైన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి నిర్వహించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. వీర నారి జీజమై తన కొడుకు శివాజీ మహారాజ్ కు దేశం కోసం ప్రాణ బలిదానికైనా సిద్ధపడాలని అనడంలో తల్లి కంటే దేశం యొక్క ఔన్నత్యాన్ని పిల్లలకు వివరించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఆయన జీవనశైలిని విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అంతకుముందు పాఠశాలల్లో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్, అకాడమిక్ ఇంచార్జ్ మధుషిండే, ఉపాధ్యాయులు మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడవటంచ ఆలయాన్ని సందర్శించిన ఎంపీ కడియం కావ్య



**రేగొండ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** మండలంలోని సుప్రసిద్ధ దేవాలయం కొడవటంచ గ్రామంలో ఈ నెల 21వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము పున:ప్రతిష్ఠాపన నేపథ్యంలో గురువారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని తెలంగాణలో రెండవ యాదాద్రిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 12.15 కోట్ల భారీ నిధులతో పునరుద్ధరణ పనులు చేపట్టిందన్నారు. ఇటీవల ఫిబ్రవరి 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అభివృద్ధి పనులను, అతిథి గృహాన్ని ప్రారంభించారని తెలిపారు. యాదాద్రి తరహాలో కొడవటంచను తీర్చిదిద్ది, గ్రామీణ పర్యాటక రంగాన్ని, ఆర్థిక ప్రగతిని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ వరంగల్ డిసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజేశ్వరరావు, ఈట మహేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు నిలిపివేయొద్దని వినతి



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** సీసీఐ నేటి నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించడంతో పత్తి కొనుగోళ్లు చేపట్టాలని గురువారం రైతులు కొమురం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ కు తెలంగాణ రైతు సంక్షేమ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. సీసీఐ ఈనెల 20 వరకు మాత్రమే పత్తి కొనుగోలు చేస్తామని, ఆతర్వాత కొనుగోళ్లు నిలిపి వేస్తామని సర్క్యులర్ జారీ చేయడంతో రైతులకు తీరని నష్టం వాటిల్లనుందని అన్నారు. రైతులకు కూలీల కొరత వల్ల ఇంకా పత్తి సేకరణ 40% జరగలేదన్నారు. ప్రైవేట్ పత్తి కొనుగోలులో మిల్లర్లు రైతు పత్తి అమ్ముకునే సమయం అనధికార క్యాష్ కంటింగ్ 2% చేస్తున్నందున దానిపై చర్య తీసుకోని రైతుపై భారం పడకుండా చూడాలని కోరారు. ఈవిషయమై కలెక్టర్ రాష్ట్ర వ్యవసాయ సెక్రటరీతో మాట్లాడి పత్తి కొనుగోలు సమయం పొడుగించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగతి రవి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పులుగం మణికంఠ, కొమురం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్కు తిరుపతి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండపల్లి శరత్ పాల్గొన్నారు.

## నాయినేని సంపత్ రావును సన్మానించి ఎంపీ కడియం కావ్య



**రేగొండ, (జనంసాక్షి):** మండలంలోని కొడవటంచలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సన్మానించారు. ఈ నెల 21 న ఆలయ పునః ప్రతిష్టాపన పురస్కరించుకొని గురువారం ఎంపీ కావ్య ఆలయాన్ని సందర్శించారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని దుబ్బగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పేరెంట్స్ కొండపల్లి రవీందర్ దంపతులు విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ సర్వ మతాలను సమానంగా ఆదరించారని అన్నారు. దీనికి నిదర్శనం ఆయన సైన్యాధిపతి ఒక ముస్లిం అని అన్నారు. శివాజీని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. విద్యార్థులు గురువుల, తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని, చక్కగా చదువు కొని వృద్ధిలోకి రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న రవీందర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు ఎత్తివేయాలి

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీలో ఉన్న డంపింగ్ యార్డు ఎత్తివేయాలని 4వ వార్డు కౌన్సిలర్ ఏట కమల, 19వ వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ ఖలీమ్ మున్సిపల్ కమిషనర్ సంపత్ కు వినతి పత్రం అందజేశారు. డంపింగ్ యార్డు బస్తీలోని ఇళ్లకు దగ్గరగా ఉండటంతో బస్తీలో దుర్గంధం వస్తుందని, అక్కడి చెత్త కాల్చినపుడు విష వాయువులు వెలువడి, వాటిని పీల్చిన చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాసకోస వ్యాధుల బారిన పడుతున్నారని వినతిపత్రంలో వివరించారు. వారివెంట బస్తీ ప్రజలు ఉన్నారు.



## రామప్ప దేవాలయంను సందర్శించిన ఫారెస్ట్ అధికారులు



**ములుగు/వెంకటాపూర్,ఫిబ్రవరి19(జనంసాక్షి):-** వెంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ను గురువారం తెలంగాణ ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 41 మంది ఫారెస్ట్ అధికారులు డిసిఎఫ్వో గంగారెడ్డి ఆధ్వర్యంలో రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు వారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు.అనంతరం వారు రామప్ప చెరువుతో పాటు పాలంపేట గ్రామ శివారులోని కేన్ మొక్కలను సందర్శించారు.వారి వెంట టూరిస్ట్ పోలిస్‌లు శ్రీనివాస్,బధ్రు,పారెస్ట్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## బాసరలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**బాసర, ఫిబ్రవరి 19(జనంసాక్షి)** బాసర మండల కేంద్రంలో స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని రథయాత్రలో మహిళలు హారతులతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు శివాజీ మహారాజ్ వేషధారణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బాసర సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని, అత్యంత పవిత్రమైన స్ఫూర్తిదాయకమైన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను సాధించాలని అన్నారు. పాలకుడు అంటే ఎలా ఉండాలో తెలియజేసిన మొట్టమొదటి యోధుడు, వీరుడు శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా పాలన ఎలా సాగించాలో తెలియజేసిన గొప్ప పాలకుడని కొనియాడారు. ఈ రోజుల్లో మన దేశానికి శివాజీ మహారాజ్ లాంటి నాయకత్వ లక్షణాలున్న యువత కావాలని అన్నారు. ఆయన చూపిన ధైర్యం, క్రమశిక్షణ, నిజాయితీ లక్షణాలను మనలో అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో యువకులు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**దస్తూరాబాద్, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామని హిందూ వాహిని జై శివాజీ యూత్ సభ్యులు తెలిపారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. శివాజీ మహారాజ్ సనాతన ధర్మం రక్షణకు చేసిన పోరాటం దేశభక్తి పరాక్రమం నేటి తరానికి ఆదర్శం అని, మొగల్ సామ్రాజ్యాన్ని ధైర్యంగా ఎదుర్కొని హిందూ స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానుభావుడిగా శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, నేటి యువతకు ఆదర్శమని యూత్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని విధుల గుండ కేరింతలతో ఛత్రపతి శివాజీ నామ స్మరణ చేసుకుంటూ ఆయన విగ్రహం వద్దకి చేరుకొని ఆయనకు పూల మాలలు వేసి, బాణాసంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నామని తెలిపారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకం గా ఉంటాయని, అయన మొఘల్ సామ్రాజ్యం పైన చేసిన గేరిల్లా యుద్ధం ఎంతో ప్రాముఖ్యం పొందిందని, అయన యొక్క చరిత్రను భావితరాలు తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్, పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ జీవితం నేటి తరానికి ఆదర్శం

- ఛత్రపతి శివాజీ మహారాజ్ 19వ,జయంతి వేడుకలు
- ముఖ్య అతిథులుగా గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్
- అరవింద హైస్కూల్ కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్





**గూడూరు,ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** భారతీయ పరక్రమానికి ధైర్యసహసాలకు నిలువుటద్దం, స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ అని గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, అరవింద హై స్కూల్ కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ అన్నారు. చత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం గూడూరు మండల కేంద్రంలో హిందువులు భారీ ఎత్తున పాల్గొని శివాలయం నుండి ర్యాలీ నిర్వహించి అంగడి సెంటర్,ఎమ్మార్వో కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన నాగేల్లి వంశీ కృష్ణ,కొండా శివ,మనోజ్ ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించడం ఆనందదాయకమని,హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని,తన రాజ్యంలోని ఆడవాళ్ళందరినీ మరియు తన శత్రురాజ్యం స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి, పసుపు ,కుంకుమ,చీరలు ఇచ్చేవారని,అలాంటి వీరుడు భారత ఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజ్ శివాజీ ఒక్కరేనని తెలిపారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గూడూరు మండల కేంద్రానికి చెందిన మైదం బాబు అన్నదాన కార్యక్రమం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు మాట్లాడుతూ...**

గూడూరు మండలంలో ఇంత జనాభా కలిగి ఉండడం, చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం లేకపోవడంతో, కౌశ్య విగ్రహానికి అయ్యే ఖర్చు మొత్తం నేనే భరిస్తానని, అతి తొందరలోనే విగ్రహం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భం గా హిందువులంతాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ కమిటీ సభ్యులు, హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ రక్షణ ధ్యేయంగా భావించిన మహనీయుడి 396 జయంతి వేడుకలు



**ముధోల్, (జనంసాక్షి):** మండల కేంద్రమైన ముధోల్‌లో గురువారం అరే మరాఠా సంఘం ఆధ్వర్యంలో దేశ రక్షణ ధ్యేయంగా, ధర్మరక్షణ ధ్యానంగా భావించిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆరే మరాఠాల సంఘభవనం లో చత్రపతి శివాజీ చిత్ర పటానికి పూజలు నిర్వహించి నివా ళులర్పించారు. దీంతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను డీజే పాటలపై యువకులు నృత్యా లు చేశారు. శోభాయాత్రలో అశ్వాల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, హిందూ స్వరాజ్యం కోసం పోరాడిన సాహస వీరుడని కొనియాడారు. ఆయనకు ధర్మంపట్ల ఉన్న నిబద్ధత నేటి యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సీస్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మరాఠా సంఘ నాయకులు, హిందూ వాహిని, దళిత సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**మరిపెడ 19 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు గురువారం ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పాలభిషేకం చేసి చేసి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ నిజమైన హిందూ నాయకుడని, హిందూ ధర్మ రక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ యువకులు విద్యార్థులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వంగర గురుకులంలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పివి రంగారావు రెసిడెన్షియల్ బాలికల గురుకుల విద్యాలయంలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న 71 మంది విద్యార్థినులకు ఈ పరీక్షను నిర్వహించగా,ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి పది మంది విద్యార్థినులకు బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మండల టాపర్ తమ విద్యాలయం నుంచే రావాలని ఆకాంక్షించారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం : వెంకట్ రెడ్డి

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**మంగపేట (జనంసాక్షి):** మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పార్టీ కార్యకర్తలు వట్టం రామయ్య, మద్దిరాల సామ్రాజ్యం ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకటరెడ్డి గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల కుటుం బాలకు 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీపరంగా ఎల్లప్పుడు అండగా ఉంటామని మృతుల కుటుంబాలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నరసయ్య, సీనియర్ నాయకులు దామెర సారయ్య, మార్పుల దయాకర్ రెడ్డి, ఎర్ర బాల నరసయ్య, సయ్యద్ బాషా, బూర్గుల సతీష్, దామెర కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత విద్యార్థి సమాఖ్య రెండవ జిల్లా మహాసభలు విజయవంతం

**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ఫార్మసి ఆడిటోరియంలో అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రెండవ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించబడి విజయవంతంగా పూర్తయ్యాయి. జిల్లాలోని వివిధ మండలాల, పలు కళాశాలల నుంచి విద్యార్థి ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరై, విద్యార్థి సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. మహాసభలో భాగంగా నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడుగా వుట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా కార్యదర్శిగా భాషబోయిన సంతోష్, జిల్లా కోశాధికారిగా పెండ్యాల బన్నీ, ఉపాధ్యక్షులుగా బొజ్జు జ్యోతి, వేల్పుల చరణ్, జక్కుల భానుప్రసాద్, సిపతి వినయ్, కొండ చరణ్,




సహాయ కార్యదర్శులుగా బండి లావణ్య, కొమ్ము సాయి, కుక్కల కుమార్, చిర్ర సాయి, జిల్లా కార్యవర్గ సభ్యులుగాఎం. భాను, కె సాయి శ్రీనాథ్. పి బన్నీ. కె రితీష్. బి హేమంత్. డి విశాల్. కే లోకేష్ ,ఎం శివ కే సుజిత్, కౌన్సిల్ సభ్యులుగా వి ఆదిత్య, టీ తేజ, బి శ్రీకాంత్, ఎం. కార్తీక్, పి. అంజలి, కే. కౌశిక్, పి. గణేష్, పి అరవింద్, ఎస్. రాకేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు విద్య కాషాయకరణ, విద్య కార్పొరేట్కరణ, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఫీజుల తగ్గింపు, హాస్టల్ సదుపాయాల మెరుగుదల, స్కాలర్‌షిప్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కమిటీ ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావుకు, మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతికి , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణులకు ధన్యవాదాలు తెలిపారు.




## ద్రోణ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**లక్ష్మణ చందా, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** లక్ష్మణ చందా గ్రామంలోని ద్రోణ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు సంగా అశ్విత, బండి రిషి మహబూబ్ నగర్ లో జరిగే నెట్ బాలుకు; సయ్యద్ నౌమాన్ నిజామాబాద్ లో జరిగే బాస్కెట్ బాలు మరియు పి లాస్య ,ఎం నరేష్ మెదక్ లో జరిగే సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ముఖేష్ తెలపడం జరిగింది. ఇట్టి పోటీలకు తమ స్కూలు విద్యార్థిని విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషం అని పాఠశాల కరస్పాండెంట్ సురేష్ రెడ్డి , ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ ముత్యం తెలిపారు.

## భైరగోని లచ్చమ్మ దశ దిన కర్మకు ఆర్థిక సహాయం

**గూడూరు, ఫిబ్రవరి 19(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన భైరగోని సుహాసిని తల్లి భైరగోని లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా సుహాసిని బాల్య మిత్రులు గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన , భైరగోని సుహాసిని చిన్ననాటి బాల్య మిత్రులైన కప్పల అనిల్ కిషోర్,మండల సుధాకర్,పాపాని శ్రీనివాస్, ఎలమందల రవీందర్, శ్రీనివాస్,పానుగంటి రామకృష్ణ మిత్ర బృందం కలసి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం లచ్చమ్మ దశ దిన కర్మకు ఆర్థిక సహాయం అందజేశారు.



# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** నిర్మల్ పట్టణంలోని శివాజీ చౌక్‌లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు ఎస్పీ రాజు, గోపు గోపి, పెందం శ్రీనివాస్, లక్కాకుల హరీష్, కత్తి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




**ముధోల్, ఫిబ్రవరి 19(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం ఎడ్ బిడ్ గ్రామంలోని ఫ్యూచర్ పాఠశాలలో హిందూ సామ్రాజ్య స్థాపకుడు, మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని గురువారం పాఠశాలలో జయంతి వేడుకలు అంగరంగ వైభవంగ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శివాజీ మహారాజ్, నిజామాత వేషధారణలో వచ్చి ఆలరించడంతో సూపర్లను ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ శివాజీ మహారాజ్ ప్రతిమకు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి19 (జనం సాక్షి) :** ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో గెలుపొంది మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అప్పాల కావ్య,వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిని నిర్మల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కత్రోజు అశోక్ చారి,పట్టణ కర్ర పారిశ్రామిక సంఘం అధ్యక్షులు చిలమంతుల రాజ లింగం,పట్టణ త్వష్ట బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంచిర్యాల పరమేశ్వర్,రామతీర్థం,కట్ట నర్సింహాచారి, ఉమాపతి,రమేష్,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

**మంగపేట ఫిబ్రవరి 19(జనం సాక్షి) :** మంగపేట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నరేష్, గౌరవ సలహాదారులు ఇప్పాల నరేష్, కోశాధికారి గగ్గురి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట మండలం కమలాపురంలోని ఐబీపీ పెట్రోల్ బంక్ నుండి చత్రపతి యువసేన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఐబీపీ పెట్రోల్ పంపు వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా సంతోషిమాత టెంపుల్ వరకు నిర్వహించారు. ర్యాలీలో కాషాయ ధ్వజాలు చేతపునిన చత్రపతి యువసేన సభ్యులు జయహో చత్రపతి నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో నిడదవోలు సాయి గౌతం, లింగంపల్లి శ్రీనివాస్, అలువల ప్రవీణ్,పబ్బోజు సత్యనారాయణ, రామిడి సురేష్, కృష్ణస్వామి,డిష్ శ్రీను గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

**కాటారం ఫిబ్రవరి 18 (జనం సాక్షి ):** శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత భక్తాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో జరిగిన సభలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ముద్దర్స్ బలరామకృష్ణ, శివరాం, కాగితపు శ్రీనివాస్ ప్రసంగిస్తూ శివాజీ మహారాజ్ చరిత్ర, వారి ధైర్యసాహసాలు, దేశభక్తి గురించి వివరించారు. అనంతరం మండల పరిధిలో పాఠశాలల 100మంది విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలలో గెలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రధానం చేశారు.







# ముమ్మరంగా కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్

పాస్ బుక్ వచ్చిన వారికి కొత్త సీసీఎల్ లిస్టులో పేరు రాని వారందరూ తర్వాత ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఎవరు కూడా రైతు భరోసా రాదని అపోహ పడద్దని తెలియజేశారు.ప్రస్తుతం ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో అదే విధంగా ఫార్మర్ కు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కూడా అంతే ముఖ్యం.ఫార్మర్ ఐడి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు భవిష్యత్తులో వర్తిస్తాయి. రైతులు యూరియా వాడకం తగ్గించాలి తెలిపారు.యూరియా ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా బుక్ చేసుకోవాలనీ,మోతాదు ను బట్టి యూరియా రైతులందరికీ వస్తుందని తెలిపారు. ప్రస్తుతం ముగిపురుగు ఎక్కువ ఉంది కాబట్టి రైతులు గునీకలు వాడాలని కోరారు. కొత్త పాసు బుక్ వచ్చిన రైతుల పేర్లు సిసిఎల్ లిస్ట్ లో పేరు ఉండదు.సిసిఎల్ లిస్ట్ లో పేరు వచ్చినప్పుడు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ఎవరు అపోహలు పడవద్దు రైతులందరికీ రైతు భరోసా వర్తిస్తుంది.కావున రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు.

## టాస్క్ ఆధ్వర్యంలో 20 నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు ఉపాధి నైపుణ్యాల మెరుగుదల, పరిశ్రమల సంబంధిత నైపుణ్యత, ఉపాధి అవకాశాల కల్పన అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో సి, సిం, హెచ్ టి ఎం ఎల్. ఒ జావా స్క్రిప్ట్ తో సి ఎస్ ఎస్, జావా, పైతాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్, బూట్ స్ట్రాప్, వెబ్ డెవలప్మెంట్ అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 18- 33 సంవత్సరాల మధ్య వయసు కలిగి, ఏదేని డిగ్రీ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని, ఇతర వివరాలకు 7989733351 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## చదువు తోనే పేదరికాన్ని జయించగలం

### స్వేరోస్ సమావేశం లో సోమారం సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్



**పర్వతగిరి ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** చదువు ద్వారా మాత్రమే పేదరికం ని జయించగలమని సోమవారం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ అన్నారు. స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేశారు పాఠశాలకు నెబ్లైజర్ పరికరాన్ని (శ్వాసను అందించే పరికరం) అందించారు. స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దు ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ గర్ల్స్ కన్వీనర్ తేజస్విని అధికార ప్రతినిధి గారె జయరాజ్ లు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎటువంటి ఆందోళనకు గురివి కావద్దని ప్రశాంతమైన మనసుతో పరీక్షలను ఎదుర్కోవాలని అన్నారు అమ్మాయిలు ఒత్తిళ్లను జయించడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ రజిత మండల స్వేరో నాయకులు జైపాల్, విజయ్ నవీన్, వినోద్ కస్తూర్బా సి ఆర్ టి లు స్వప్న, విజయ, శోభారాణి, రాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సులు

● గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి..



**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఆదేశాల మేరకు, గూడూరు ఎక్సైజ్ సి.ఐ ఎన్. బిక్షపతి కేసముద్రం లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ మరియు కల్వల మోడల్ స్కూల్ లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సును నిర్వహించరు

ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ ఎన్ బిక్షపతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "మత్తుకు దూరం – భవిష్యత్తుకు దగ్గర" అనే నినాదంతో యువతకు పలు కీలక సూచనలు చేశారు. డ్రగ్స్ అలవాటు వల్ల శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక స్థితి పూర్తిగా దెబ్బతింటుందని, ఇది ప్రాణాంతక పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం నేరమని, దీనివల్ల విద్యార్థుల విలువైన భవిష్యత్తు మరియు కెరీర్ నాశనమవుతుందని స్పష్టం చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు తమ చదువుతో పాటు సామాజిక బాధ్యతగా ఇతరులను కూడా మత్తుకు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ, సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయులు వీరబాబు, ఫిలిప్స్ సురేందర్, ప్రవళిక, పీడీ లలిత పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, మల్లికార్జున్, అధ్యాపకులు డా. సి.హెచ్. నర్సయ్య, సి.హెచ్. స్వాతి,ఆర్. వెంకటేశ్వర్లు ఎక్సైజ్ శాఖ ఎస్ఐ యాకుబ్, సిబ్బంది సుధాకర్, నరేష్, గద్దర్, సాయి రామ్ తదితరులు పాల్గొని సి.ఐ విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేయించారు.



## ఇందిరమ్మ ఇంటి పని నిర్మాణాన్ని ప్రారంభించిన సర్పంచ్ హసీనా భాను

**మహదేవపూర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఇల్లులేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంజూరు ఇచ్చినందిన మహదేవపూర్ మండల కేంద్రంలోని విలాసాగర్ రమకు ఇందిరమ్మ ఇల్లు అయినందున స్థానిక సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ ఉప సర్పంచ్ శ్రీజ గురువారం రోజున ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ఇంటి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లావణ్య పడాల రాజమౌళి మహమ్మద్ బిన్ అలీ శీర్లవంచ శేఖర్ గడ్డం స్వామి రాములు పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీ కింద పరికరాలు

**లక్ష్మణ చందా, ఫిబ్రవరి 19, (జనం సాక్షి) :** మండలంలోని రైతు వేదికలో గురువారం రోజున సబ్మిషన్ మరియు అగ్రికల్చర్ మిషనరీ స్మ ఎం పథకం కింద సబ్సిడీ పరికరాలు పరికరాలను ఏవో వసంతం మరియు ఎమ్మార్వో సరిత లు పంపిణీ చేయడం జరిగింది. 23 మంది రైతులకు గాను 9 మంది రైతులకు స్ప్రేయర్ లు, 14 మంది రైతులకు బ్రష్ కట్టర్ లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రైతులందరూ మరింత అభివృద్ధి పథంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు పవిత్ర,సుష్మిత,మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక..



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న జి.శ్రీవాణి సీఎం కప్-2026 రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. హనుమకొండలోని జిఎన్ఎస్ స్టేడియంలో ఇంచార్జ్ సెన్సాయ్ పాలకుర్తి పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీలలో జూనియర్ విభాగంలో శ్రీవాణి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. సీఎం కప్ సెకండ్ ఎడిషన్-2026 రాష్ట్ర స్థాయి పోటీలకు భీమదేవరపల్లి మండలం నుంచి ఎంపికైన శ్రీవాణిని ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీత రాణి, మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్యామ్, క్లస్టర్ ఇన్‌చార్జి మోహన్, చంటి,పీఈటీ శారద, కరాటే ఇన్‌స్ట్రక్టర్ రవళి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రతిభ చాటుకొని మండలానికి కీర్తి తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## సనాతన ధర్మాన్ని కాపాడిన మహనీయుడు చత్రపతి శివాజీ

● సర్పంచ్ సంతోషి మల్లారెడ్డి



**లింగాలఘణపురం( జనం సాక్షి) :** సనాతన ధర్మాన్ని రూపుమాపాలని చూసిన మతోన్మాదులను తరిమి కొట్టిన మహనీయుడు చత్రపతి శివాజీ అని సర్పంచ్ సంతోషి మల్లారెడ్డి అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలోని బండ్లగూడ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడుతూ హిందుత్వాన్ని కల రాయాలని చూసిన వారిని చీల్చి చెండాడి శివాజీ భావితరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. నేటి సమాజంలో యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విగ్రహ ఏర్పాటు కోసం మడికొండ సమత శ్రీధర్ రెడ్డి రెండు లక్షలు, పోరెడ్డి సంతోషమల్లారెడ్డి 25 వేలతో తో పాటు మరికొంతమంది దాతలు విరాళం అందజేసి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి పల్లి దయాకర్ రెడ్డి, చల్ల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి,కుమారస్వామి, భూపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సందీప్ రెడ్డి, స్వామి యాదవ్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

● సర్పంచ్ హాశీనా భాను అక్బర్ ఖాన్



మహదేవపూర్, ఫిబ్రవరి( జనంసాక్షి ).గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ హసీనా భాను అన్నారు. గురువారంరోజున మహదేవపూర్ లో సర్పంచ్ ఉప సర్పంచ్ సందర్శించి గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య పనులు పైప్లైన్ లీకేజీ మరమ్మతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గురువారం రోజున గ్రామంలోని వాడవాడలో డ్రైనేజీ మురికి కాలువల్లో పేరుకపోయిన చెత్త చదరాన్ని తొలగించేందుకు కార్యక్రమం చేపట్టారు. కాలువల్లో ఉన్న పూడికలను గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సహాయంతో తొలగించి నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టినారు. ఈ సందర్భంలో సర్పంచ్ మాట్లాడుతూ. ప్రజలు వ్యాధుల భారీపడిన పడకుండా ఉండాలంటే గ్రామంలో పారిశుద్ధ్య పరిశుభ్రత అత్యంత ముఖ్యమని సూచించారు. అలాగే ఇంటి పరిసరాల ప్రాంతం ఆవరణలో చెత్త వేయకూడ తడి పొడి చెత్తను వేరువేరుగా ఉంచాలని చెత్త పేరుకుపోయిన గ్రామ పంచాయతీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గా అందరుగా ఉప సర్పంచ్ శ్రీజ వార్డు సభ్యులు గడ్డం స్వామి శేఖర్ పడాల రాజమౌళి మమ్మద్ బిన్ అలీ రాములు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి19 ల(జనం సాక్షి) :** అనారోగ్య కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం సొన్ మండలం సాకెర గ్రామానికి చెందిన శివరాంకు రూ.2 లక్షలు,కూచన్ పల్లి గ్రామానికి చెందిన ఆఫన్ ఖాన్ కు రూ.40 వేల రూపాయల ఎల్ఓసి చెక్కులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి

● హాల్ టికెట్లు అందని విద్యార్థులకు పరీక్ష రాసే అవకాశం కల్పించాలి

● ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్

**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 19(జనంసాక్షి):**రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు గురువారం రోజున వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి ఓంకార్ భవన్ ఆఫీసులోఏ ఐ ఎఫ్ డి ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) జిల్లా కమిటీ సభ్యుడు వెనిష్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయం చేయకుండా ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు ఈనెల 25వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున 300 మందికి పైగా విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేయలేదని అన్నారు ఈ సంవత్సరం నుండి విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వాట్సప్ నెంబర్లకు హాల్ టికెట్లు పంపేలా ఇంటర్మీడియట్ బోర్డు చర్యలు చేపట్టిన కొంతమందికి రిజిస్ట్రేషన్ పూర్తికాని కారణంగా విద్యార్థులకు హాల్ టికెట్లు అందలేదని అన్నారు. దీంతో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన చెందారని అన్నారు. పరీక్షలు సకాలంలో రాయిని ఎడల ఒక సంవత్సరం పాటు విద్యకు దూరమై నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. కాబట్టి తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి విద్యార్థులకు ఫీజు చెల్లించడానికి ప్రత్యేక అవకాశం కల్పించి హాల్ టికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు.